
manachourasta

# మన చౌరాస్తా

The Complete News way

సంపుటి : 01 | సంచిక : 190 | శనివారం | 28.12.2024




## మౌనముని మన్మోహన్‌కు అశ్రునివాళి



2 లో




3 లో

# కదం తొక్కిన ఎర్రసైన్యం

- ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతర పోరాటం
- మాజీ ఎమ్మెల్యే, సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జూలకంటి
- బస్టాండ్ నుంచి రైల్వే గేట్ క్రీడాప్రాంగణం వరకు భారీ ర్యాలీ

ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న బీజేపీ ప్రభుత్వంపై సమరశీల ఉద్యమ పోరాటాలకు సిద్ధం కావాలని మాజీ ఎమ్మెల్యే, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. జనగామ జిల్లా స్టేషన్ ఘన్‌పూర్ నిర్వహించిన మహా సభలో ఆయన పాల్గొని మాట్లాడారు.

## అతివలకు.. ఆహ్వానం

**సంక్రాంతి** అంటే సరదాల పండుగ.. తెలుగువారి ఇండ్ల ముంగిళ్లలో ఆనందం నింపే వేడుక.. ఈ పర్వదినానికి అసలైన శోభ తెచ్చేది రంగవల్లులు.. ఆడపడుచులు తమ ప్రతిభను ఇంటి ముంగిళ్లలో ముగ్గులుగా వేసి రంగులు అద్ది ఈ పండుగను మరింత వైభవోపేతం చేస్తారనడంలో అతిశయోక్తి లేదు. అలాంటి ఆడబిడ్డలకు 'మన చౌరాస్తా' దినపత్రిక ఆహ్వానం పలుకుతోంది. మీ చేతుల్లో రూపుదిద్దుకున్న రంగవల్లులను ప్రచురించే అవకాశం కల్పిస్తోంది. మీరు వేసే, వేయబోయే ముగ్గుతో పాటు మీ పాస్ ఫొటో ఈ కింది నంబర్‌కు వాట్సప్‌లో పంపిస్తే మేం ప్రచురిస్తాం..

సెల్ : 8555 800 812

నోట్ : ముగ్గు తెల్లకాగితంపై స్పష్టంగా ఉండాలి.





3 లో

## విద్యాశాఖలో విలీనం చేయాలి

www.manachourasta.com



# మౌనముని మన్మోహన్‌కు అశ్రునివాళి



ఆర్థికవేత్తగా, సంస్కరణల సారథిగా మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ను దేశం గుర్తిస్తుందని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ పార్థివదేహానికి ప్రధాని మోడీ నివాళులర్పించారు. మన్మోహన్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ ప్రెసిడెంట్ మహేశ్‌కుమార్ గౌడ్‌తో పాటు రాష్ట్ర మంత్రులు, ఇతర నాయకులు కూడా మన్మోహన్ సింగ్ పార్థివదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మన్మోహన్ సింగ్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు.











## నివాళులర్పించిన కొమ్మూరి

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ప్రధాని, ఆర్థికవేత్త, డాక్టర్ మన్మోహన్ సింగ్‌కు శుక్రవారం నివాళులర్పించారు. డీసీసీ ప్రెసిడెంట్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మాజీ ప్రధాని చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, కౌన్సిలర్లు, గ్రామ శాఖ అధ్యక్షులు, వార్డు అధ్యక్షులు, పార్టీ నాయకులు కార్యకర్తలు అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటు

**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** భారతదేశ మాజీ ప్రధాని కాంగ్రెస్ సీనియర్ నాయకులు మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటని బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల బాల్రెడ్డి అన్నారు.మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మన్మోహన్ సింగ్ చిత్రపటానికి నివాళులు అర్పించి మౌనం పాటించారు. అనంతరం ఆయన దేశానికి చేసిన సేవలను గుర్తు చేసుకొని ఆయన ఆశయాలను సాధించి ఆయన అడుగుజాడల్లో నడవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బచ్చన్నపేట టౌన్ అధ్యక్షులు కోడూరి మహాత్మచారి, యూత్ కాంగ్రెస్ బచ్చన్నపేట మండల అధ్యక్షులు ఎద్దు హరీష్, చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లనాగుల శ్వేత వెంకన్న,సీనియర్ నాయకులు కార్యకర్తలు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సెల్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మాజీ ప్రధానికి ఘన నివాళి

**కొమురవెల్లి , మన చౌరాస్తా :** కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహాదేవుని శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలో మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ దేశానికి మన్మోహన్ సింగ్ చేసిన సేవలు మరువలేనివని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు కాగిత శ్రీనాథ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సనాది భాస్కర్, కార్యదర్శి రమేష్ నాయకులు లింగంపల్లి కనకరాజు, మల్లం బాలయ్య, జనగాం శ్రీకాంత్ గౌడ్, ఏర్పుల కృష్ణ, సార్ల లింగం, బొచ్చు ఎల్లయ్య యాదవ్, ఉప్పల వంశీకృష్ణ, మల్లికార్జున్, రమేష్, మురళి, రాజు తదితరులు పాల్గొన్నారు.

Local News



# కదంతొక్కిన ఎర్రసైన్యం

- ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతర పోరాటం
- మాజీ ఎమ్మెల్యే, సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జూలకంటి
- బస్టాండ్ నుంచి రైల్వే గేట్ క్రీడాప్రాంగణం వరకు భారీ ర్యాలీ

**స్టేషన్ ఘన్ పూర్ , మన చౌరాస్తా :** దేశంలో బీజేపీ అధికారంలో వచ్చిన నాటి నుంచి కార్మికులు, రైతులు ,పేద ప్రజా వ్యతిరేక విధానాలను తీసుకొస్తున్నారని.. రైతు , కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చి తప్పుడు పద్ధతుల్లో పరిపాలన చేస్తున్న బీజేపీ ప్రభుత్వంపై సమరశీల ఉద్యమ పోరాటాలకు సిద్ధం కావాలని మాజీ ఎమ్మెల్యే, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి అన్నారు. దీనికోసం మహాసభల్లో సుదీర్ఘ చర్చ నిర్వహించి కార్యక్రమాల రూపొందించాలని బహిరంగ సభలో కార్యకర్తలకు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సీపీఎం జనగామ జిల్లా మూడో మహాసభల సందర్భంగా స్టేషన్ ఘన్ పూర్ ఎరుపు రంగు జెండాలతో ఎరుపెక్కింది. మండల కేంద్రంలో స్థానిక బస్టాండ్ వద్ద నుండి రైల్వే గేట్ క్రీడా ప్రాంగణం వరకు వేలాది మందితో భారీ ర్యాలీ తీశారు. అనంతరం భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభకు సీపీఎం మండల కార్యదర్శి మునిగేల రమేష్ అధ్యక్షత వహించగా.. ముఖ్య అతిథులుగా సీపీఎం మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. బీజేపీ మతోన్మాద కార్పోరేట్ విధానాలను ఉపసంహరించుకోవాలని అన్నారు. నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం మోడీ ఇచ్చిన హామీని ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలను ఇవ్వాలని డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగాన్ని అవమాన పరిచిన అమిత్ షాను దేశం నుంచి తరిమికొట్టాలని మత విద్వేషాలను రెచ్చగొట్టి ప్రజల మధ్య వైషమ్యాలను పెంపొందిస్తున్నారని అన్నారు. మణిపూర్లో గిరిజన తెగల మధ్య శాంతిని నెలకొల్పాలని, బీజేపీ లో చేరిన వెంటనే అవినీతి అక్రమాల కేసులను రద్దు చేయడం.. అదానిపై జేపీసీ ఏర్పాటు చేయకుండా తాత్సారం చేయడం మోడీ ప్రభుత్వానికి సిగ్గుచేటని విమర్శించారు. అనంతరం సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఎండి అబ్బాస్ మాట్లాడుతూ ... మోడీ మూడోసారి అధికారంలో వచ్చిన వెంటనే జమిలి ఎన్నికల పేరుతో భారత రాజ్యాంగాన్ని కూని చేయడమేనని, నియంతృత్వం విధానాలను కార్పొరేట్ పెట్టుబడుదారి విధానాలను అమలు చేయడం కోసమే ఇదంతా అన్నారు. మహిళలపై దాడులు , దౌర్జన్యాలు నిత్య కృత్యంగా మారాయని అన్నారు. గిరిజనుల అటవీ హక్కుల చట్టాన్ని తుంగలో తొక్కి .. భూగర్భ సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పనంగా అప్పజెప్పి ప్రభుత్వరంగ సంస్థలన్నీటిని నీరుగారుస్తూ అంబానీ అదాని జపం చేస్తున్నారని అన్నారు. అదేవిధంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి మాట్లాడుతూ .. జిల్లాలో గత మూడేళ్ల కాలంలో నిర్వహించిన పోరాటాలను కార్యక్రమాలను సమీక్షించుకొని భవిష్యత్తు కర్తవ్యాలను రూపొందించుకోవాలన్నారు. వేలాదిమంది గూడు లేని ప్రజలందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలని జిల్లాలో పెద్ద ఎత్తున అనేక ప్రభుత్వ నిర్బంధాలను ఎదుర్కొని పోరాటం నిర్వహిస్తుంది ఎర్రజెండా మాత్రమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, జగిత్యాల జిల్లా కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్, సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ పిట్టల రవి , జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు, సాంబరాజు యాదగిరి, ఇర్రి అహల్య , రాపర్తి సోమయ్య సింగారపు రమేష్, బొట్ల శేఖర్ , జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, ఎస్ఎఫ్ఐ జనగామ జిల్లా కార్యదర్శి ధర్మ భిక్షం తదితరులు పాల్గొన్నారు.

## రజక రిజిస్ట్రేషన్ సమితికి రజకులు కనబడడం లేదా

**బచ్చన్నపేట, మన చౌరస్తా :** రజక రిజిస్ట్రేషన్ సమితికి రజకులు కనబడడం లేదా అని బచ్చన్నపేట రజక సంఘం అధ్యక్షుడు పేలిమిల్లి వెంకటయ్య, ఉపాధ్యక్షుడు పోచంపల్లి శ్రీనివాస్, ప్రధానకార్యదర్శి దేవరకొండ రమేష్ ప్రశ్నించారు. శుక్రవారం వారు మాట్లాడుతూ రజకులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఈ కమిటీ వేశారని ఆరోపించారు. ఎవరి లాభాల గురించి కమిటీ వేసుకున్నారో ఎవరికి అర్థం కావడం లేదనిన్నారు. జిల్లా అధ్యక్షుడు, ఉపాధ్యక్షులను ఎవరు ఎన్నుకున్నారో తెలపాలని ప్రశ్నించారు. ఈ జిల్లా కమిటీతో మండల, గ్రామా కమిటీలకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు.





## గ్రామ పంచయతీ కార్మికుల సమ్మె

బచ్చన్నపేట, మన చౌరాస్తా : జేఏసీ పిలుపు మేరకు టోకెన్ సమ్మెలో భాగంగా జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని ఎంపీడీఓ ఆఫీస్ దగ్గర మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల కార్మికులు మండల అధ్యక్షులు మురళి ఆధ్వర్యంలో సమ్మెలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, ప్రభాకర్, బాబు గౌడ్, నాగయ్య,శ్రీనివాస్, అశోక్,దయాకర్, కిష్టయ్య,గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**చేర్యాల, మన చౌరాస్తా :** చేర్యాల పట్టణంలోని రేణుకా గార్డెన్లో నేడు ( శనివారం) సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ ఉంటుందని దానికి ప్రజా ప్రతినిధులు, నాయకులు అందరూ విధిగా హాజరు కావాలని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ముస్త్యాల నాగేశ్వరరావు కోరారు. మధ్యాహ్నం 12 గంటలకు చెక్కుల పంపిణీ కార్యక్రమం జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా జరుగుతుందని ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్పర్సన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, పార్టీ కార్యవర్గం అనుబంధ కమిటీల బాధ్యులు వార్డు ఇన్చార్జులు అధ్యక్ష కార్యదర్శులు నాయకులు, కార్యకర్తలు ప్రజలు విధిగా హాజరు కావాలని కోరారు.



## విద్యాశాఖలో విలీనం చేయాలి

- ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ విశారదన్ మహారాజ్

**జనగామ , మన చౌరాస్తా :** జనగామ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ముందు సమగ్ర శిక్ష ఉద్యోగుల జిల్లా అధ్యక్షుడు తాడూరు రమేష్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరవధిక సమ్మె 18వ రోజుకు చేరింది. సంఘీభావం తెలియజేయుటకు ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఉషారథన్ మహారాజ్ హాజరై మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులకు మద్దతు మాత్రమే కాకుండా వారిలో ఒకరిగా కలిసి వారి న్యాయమైన డిమాండ్లు నెరవేరే వరకు ఈ పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. గత 18 సంవత్సరాల నుండి చాలీచాలని వేతనాలతో బడుగు బలహీన వర్గాల అనాథ పిల్లలకు విద్యను అందించి సేవలు చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల డిమాండ్లు న్యాయమైనయవని అన్నారు. గత ప్రభుత్వం పట్టించుకోనప్పటికీ ప్రభుత్వాలు మారినా బతుకులు మారలేదు అన్నారు. రేవంత్ రెడ్డి సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెకు మద్దతుగా హన్మకొండలో ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి సమగ్ర శిక్ష ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మ టీచర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దామెర ఉపేందర్, యాదాద్రి భువనగిరి జిల్లా ధర్మ టీచర్స్ యూనియన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు టీచర్స్ యూనియన్ తరపున ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి దామెర బాబురావు, సమగ్ర శిక్ష ఉద్యోగులు శ్రీనివాస్, రమేష్, అబ్బ సాయిలు, ప్రశాంతి, జ్యోతి, సంధ్య, రజిత, నవీన, మల్లేష్, సోనీ, కవిత, శ్రీలత, పాల్గొన్నారు.

## పింఛన్లు పెంచకుంటే ఆందోళన

- మాజీ మంత్రి ఎర్రబెల్లి హెచ్చరిక

**దేవరుప్పుల , మన చౌరాస్తా :** సీఎం రేవంత్ రెడ్డి పెన్షన్ దారులకు ఆశ పెట్టి అధికారంలోకి వచ్చాక వారికి ఇస్తామన్నా పెన్షన్ వెంటనే అమలు చేయాలనీ .. లేని పక్షంలో లబ్ధిదారులతో కలిసి ధర్నాలు చేపడుతామని రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హెచ్చరించారు. దేవరుప్పుల మండలం సీతారాంపురం గ్రామంలో ఆసరా పింఛన్ దారులతో కలిసి మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అబద్దపు గ్యారంటీతో అధికారంలోకి వచ్చి ఏడాది దాటినా పింఛన్లు ఇవ్వాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి స్పందించి రూ. 2వేలు పింఛన్ రూ. 4వేలు ,వికలాంగులకు రూ. 6వేలు వచ్చే నెలలోపు ఇవ్వాలని అన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలో ఆసరా పింఛన్ దారులతో కలిసి భారీ ఎత్తున ధర్నా కార్యక్రమం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకుడు పల్లా సుందర్ రాంరెడ్డి, దేవరుప్పుల బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మన చౌరాస్తా
28.12.2024 శనివారం



మరోసారి పల్లెటూరి పిల్లగా

# సాయి పల్లవి

**సినిమా, మన చౌరాస్తా :** ప్రేమమ్ సినిమాతో సినిమా ఇండస్ట్రీలోకి అడుగు పెట్టిన సాయి పల్లవి తక్కువ సమయంలోనే స్టార్ హీరోయిన్ గా మారిపోయింది. ఫిదా సినిమాతో తెలుగు ప్రేక్షకులను ఫిదా చేసిన ఈ చిన్నది. ఇప్పుడు తెలుగు, తమిళ్, మలయాళ, హిందీ భాషల్లో సినిమాలు చేస్తూ ఫుల్ బిజీగా మారిపోయింది. ఇటీవలే అమరన్ సినిమాతో మంచి విజయాన్ని అందుకుంది. ఈ సినిమాలో సాయి పల్లవి మరోసారి తన నటనతో కట్టిపడేసింది. శివకార్తికేయన్ హీరోగా తెరకెక్కిన ఈ మూవీ మేజర్ ముకుంద్ వరదరాజన్ జీవిత కథ ఆధారంగా తెరకెక్కింది. తెలుగు, తమిళ్ రెండు భాషల్లోనూ అమరన్ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. దాంతో సాయి పల్లవి స్టార్ డమ్ మరింత పెరిగింది. ఇక ఇప్పుడు హిందీలోకి కూడా అడుగుపెడుతుంది. బాలీవుడ్ లో తెరకెక్కుతున్న భారీ బడ్జెట్ మూవీ రామాయణం లో సీతగా సాయి పల్లవి నటించనుంది. ఇప్పటికే ఈ మూవీ షూటింగ్ సైలెంట్ గా జరుగుతుంది. ఆ మధ్య సాయి పల్లవి , రణబీర్ కపూర్ ఫోటోలు లీక్ అయ్యి సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. అలాగే తెలుగులో ఈ చిన్నది తండేల్ అనే సినిమా చేస్తుంది. తండేల్ మూవీలో అక్కినేని యంగ్ హీరో నాగ చైతన్య నటిస్తున్న ఈ మూవీ షూటింగ్ కూడా జెట్ స్పీడ్ లో జరుగుతుంది.గతంలో నాగచైతన్య , సాయి పల్లవి కాంబినేషన్ లో లవ్ స్టోరీ సినిమా తెరకెక్కిన విషయం తెలిసిందే. ఆ సినిమా కూడా మంచి విజయాన్ని అందుకుంది. ఇదిలా ఉంటే ఇప్పుడు సాయి పల్లవి మరో ఇంట్రెస్టింగ్ సినిమాలో నటిస్తుందని తెలుస్తుంది. బలగం సినిమాతో దర్శకుడిగా ప్రశంసలు అందుకున్న వేణు ఎల్దండి దర్శకత్వంలో త్వరలో ఓ సినిమా రానుంది. తెలంగాణ గ్రామీణ నేపథ్యంలో తెరకెక్కనున్న ఈ సినిమాలో నితిన్ హీరోగా నటిస్తున్నాడని తెలుస్తుంది. ముందుగా ఈ మూవీలో నాని హీరో అనుకున్నారు. కానీ ఇప్పుడు ఆ ఛాన్స్ నితిన్ కు వెళ్లిందని తెలుస్తుంది. కాగా ఈ సినిమాలో హీరోయిన్ గా సాయి పల్లవిని సెలక్ట్ చేసుకున్నారని తెలుస్తుంది. సాయి పల్లవి తెలంగాణ అమ్మాయిగా అద్భుతంగా సెట్ అవుతుంది. ఫిదా, లవ్ స్టోరీ సినిమాల్లో అచ్చం తెలంగాణ అమ్మాయిలా నటించి మెప్పించింది. దాంతో సాయి పల్లవి అయితే ఈ సినిమాకు కరెక్ట్ గా సెట్ అవుతుందని దర్శక నిర్మాతలు భావించి ఆమెను ఎంపిక చేశారని తెలుస్తుంది.

# Varsha
## Digitals

మీ పుట్టిన రోజు, పెళ్లిరోజుల శుభాకాంక్షలు.. నూతన సంవత్సర గ్రీటింగ్ కార్డ్స్ మరియు క్యాలెండర్లను ఆకర్శనీయంగా డిజైనింగ్ చేయబడును.. వివరాలకు ఈ కింది నంబర్లను సంప్రదించండి.

**8555 800 812**
**9676 400 812**

